***RELEASED FROM***

***CPI(M) State Office***
H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# CPI(M) - CPI

**ప్రచురణార్థం/ప్రసారార్థం :** **విజయవాడ,**

**తేది : 02 జనవరి, 2023.**

**ఎంఎల్‌సి ఎన్నికల తుది జాబితాలో ఉన్న బోగస్ ఓట్లు ఏరివేయాలి**

**– సిపిఐ(ఎం), సిపిఐ డిమాండ్**

ఉపాధ్యాయ మరియు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి విడుదల చేసిన తుది ఓటర్ల జాబితాలో ఇంకా బోగస్ ఓట్లు పెద్ద ఎత్తున ఉన్నాయని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఈ రోజు ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో తెలియజేయడం జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జల్లి విల్సన్‌లు హాజరయ్యారు.

ముసాయిదా ఓటర్ల లిస్టులోని బోగస్ ఓట్లపై నిర్దిష్టంగా వివరాలు అందజేసినప్పటికీ జిల్లా స్థాయిలో తగు చర్యలు తీసుకోని ఫలితంగా తుది జాబితాలో ఇంకా వేలాది బోగస్ మరియు అనర్హుల ఓట్లు ఉన్నాయని తెలియజేయడం జరిగింది. ఈ మేరకు నిర్దిష్టమైన సమాచారంతో కొన్ని ఉదాహరణలు పోలింగ్ బూత్‌ల వారీగా సమావేశంలో అందజేయడం జరిగింది. బోగస్ ఓట్ల ఏరివేత కోసం జిల్లా స్థాయిలో కూడా అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. ఇందుకు అంగీకరించిన చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ జిల్లాలకు ఈ మేరకు ఆదేశాలు ఇస్తామని తెలియజేశారు.

బోగస్ ఓట్లపై అభ్యంతరాలు, కొత్త ఓటర్ల నమోదు, సవరణలు నామినేషన్ చివరి రోజుకు పది రోజులు ముందు వరకు అందజేయవచ్చని అధికారులు తెలియజేశారు.

జిల్లాల్లో తుది ఓటర్ల జాబితాను పరిశీలించి పోలింగ్ బూత్‌ల వారీగా బోగస్ మరియు అనర్హులైన ఓటర్ల వివరాలను జిల్లా ఎన్నికల అధికారి, చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్‌కు పంపవలసిందిగా పార్టీ శ్రేణులను కోరుతున్నాము.

J. Jayaram

**(జె.జయరాం)**

సిపిఐ(ఎం) ఆఫీసు కార్యదర్శి